తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, జనవరి 9, 2026 | సంపుటి-2 సంచిక-22 పేజీలు-11
The Largest Readers Local Digital Daily

# శిరస్త్రాణం.. శ్రేయస్కరం..

- హెల్మెట్ ధరించడం ప్రాణానికి భద్రత?
- పారిశ్రామిక వాడలో కనిపించని రోడ్డు భద్రతా వారోత్సవాలు
- జాతీయ రహదారిపై అవగాహన కల్పించడం అవసరం
- మహిళలలో చైతన్యం రావాలి



5

రోడ్డు భద్రత వారోత్సవాల పేరుతో హెల్మెట్ నిబంధనలను మరింత కఠిన తరం చేసింది. ఇకపై ద్విచక్ర వాహనం నడిపితే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేసింది. హెల్మెట్ లేకుంటే భారీ జరిమానాలు, లైసెన్స్ తొలగించడం, అవసరమైతే శాశ్వతంగా రద్దు వరకు చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

గుమ్మడిదల సిరి న్యూస్)




# రిజర్వేషన్ ఖరారయ్యేది ఓసీ నా? బీసీ నా?



- జెడ్పీటీసీ టికెట్ కోసం ముమ్మర యత్నాలు
- అధిష్ఠానం చుట్టూ నాయకులు చక్కర్లు
- హత్నూరలో జెడ్పీటీసీ బరిలో నిలిచేదెవరో
- బలమైన అభ్యర్థులను దింపేందుకు పార్టీల కసరత్తు

3

ఇటీవలే పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల వైపు దృష్టి సారించింది. అందుకు సంబంధించిన రిజర్వేషన్ల కేటాయింపు పనిలో నిమగ్నమైంది. హత్నూర మండలంలో జెడ్పీటీసీగా బరిలో నిలిచేందుకు ఆశావహులు టికెట్ కోసం పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలును దృష్టిలో పెట్టుకొని జెడ్పీటీసీ స్థానం బిసి వర్గానికి వస్తుందనే ఊహాగానాలు ఉన్నప్పటికీ ఓసీలకే ఆ అవకాశం మెండుగా ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఈ సారి ఎలాగైనా జెడ్పీటీసీ స్థానం దక్కించుకోవాలనే పట్టుదలతో ఓసీ వర్గం నాయకులు పార్టీ పెద్దల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు. కొందరు నాయకులు వారికున్న అంగబలం,అర్థబలం,రాజకీయ పలుకుబడిని అస్త్రాలుగా మలుచుకుని జెడ్పీటీసీ టికెట్ ను సొంతం చేసుకోవడం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారనేది సమాచారం.జెడ్పీటీసీ టికెట్ దక్కించుకోవడం కోసం ఆశావహులందరూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

హత్నూర, (సిరి న్యూస్)



# మేడారం రావాలని కేసీఆర్‌కు ఆహ్వానం

- సమ్మక్క సారలమ్మ జాతర ఆహ్వాన పత్రిక ఇచ్చిన మంత్రులు కొండాసురేఖ, సీతక్క
- తప్పకుండా వస్తామని కేసీఆర్ దంపతులు హామీ
- చీరె, సారెలు సమర్పించి స్వాగతం పలికిన కేసీఆర్ దంపతులు
- 'బాగున్నరా అమ్మ'.. ఇంటికొచ్చిన మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు



## మంచిగా సదువుకోండి.. బిడ్డ!

- పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం
- మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న కేసీఆర్
- ప్రమాదవశాత్తూ తండ్రులను కోల్పోయిన ఇద్దరు బిడుగు బిడ్డలకు కేసీఆర్ భరోసా
- బీటెక్ ఇంజనీరింగ్ చదువు పూర్తి కోర్సుకు ఫీజు చెల్లింపు..
- విడివిడిగా చెక్కులు అందజేత

వివరాలు 4లో

# క్రీడాకారులు క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు ఆహ్వానం పలికిన సీజీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు



6

# సంక్రాంతి సందడి ముగ్గుల పోటీలకు రంగులు రెడీ

- విక్రయాలకు సిద్ధంగా రంగులు
- ముగ్గుల పోటీలు పెడితే వ్యాపారులకు పండుగ పూట ఉపాధి
- ముగ్గుల పోటీ నిర్వహించే నిర్వాహకులే కరువయ్యారు
- ముగ్గుల పోటీలకు సిద్ధంగా ఉన్న మహిళలు

2



# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

- కవిత పెట్టబోయే నూతన పార్టీని స్వాగతిస్తున్నాను
- ఎంపీ రఘునందన్ రావు




6

# సంక్రాంతి సందడి ముగ్గుల పోటీలకు రంగులు రెడీ

- విక్రయాలకు సిద్ధంగా రంగులు
- ముగ్గుల పోటీలు పెడితే వ్యాపారులకు పండుగ పూట ఉపాధి
- ముగ్గుల పోటీ నిర్వహించే నిర్వాహకులే కరువయ్యారు
- ముగ్గుల పోటీలకు సిద్ధంగా ఉన్న మహిళలు



**గుమ్మడిదల, జనవరి 8 (సిరి న్యూస్) :**సంక్రాంతి పండుగ వస్తుంది అనగానే రంగు రంగుల పౌడర్లు దర్శనమిచ్చేవి. ఇక సంక్రాంతి పండుగ సందడి మొదలు కావడంతో మహిళలు కూడా ముగ్గుల పోటీలకు రెడీ అయ్యేవారు. సంక్రాంతి పండుగ వస్తుందంటేనే వివిధ స్వచ్ఛంద సంస్థలు ముగ్గుల పోటీలకు సిద్ధమయ్యే వారు. సంక్రాంతి పండుగ అనగానే తెలుగింటి వారి ఇంటి ముందు వాకిలిలో రంగు రంగుల ముగ్గులలు కలకలాడుతూ ఉండేవి. తెల్లవారుజామునే ఇంటి ముందు వాకిలిని శుభ్రం చేసి ముగ్గులు వేసే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతుంది. ఈ ముగ్గులు కేవలం అలంకారమే కాకుండా శుభప్రదాతను చాటే విధంగా నిలుస్తుంటాయని పెద్దలు చెప్పేవారు. ముగ్గులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు రంగు రంగుల పౌడర్లను వేసిన ముగ్గులలో నింపుతూ పోటీ పడుతుంటారు. తెలుపు ముగ్గుపై ఎరుపు, పసుపు, నీలం, ఆకుపచ్చ వంటి రంగులను జోడిస్తే పండుగ వాతావరణం ముట్టిపడుతుంది. రంగు లేనిదే ముగ్గు లేదని చెప్పవచ్చు. అందుకే సంక్రాంతి సమయం వచ్చిందంటే మార్కెట్లో రంగు రంగుల దుకాణాలు కలకలాడుతుంటాయి. ఈ పండుగ కాలం చిన్న చిన్న వ్యాపారస్తులు రంగులను అమ్ముతూ ఉపాధి పొందుతారు. గ్రామాలలో, పట్టణాల్లో తాత్కాలికంగా రంగుల స్టాల్ ఏర్పాటు చేసి వ్యాపారం సాగిస్తుంటారు. ముఖ్యంగా స్వయం ఉపాధి పై ఆధారపడే కుటుంబాలకు ఇది ఆర్థికంగా కొంత ఊరటం ఇస్తుంది. గతంతో పోలిస్తే ఇప్పుడు రెడీమేడ్ రంగులు డిజైన్లు ముగ్గులు వేయడం అందుబాటులోకి రావడంతో వ్యాపారం మరింత తగ్గింది. మొత్తానికి ఈ సంక్రాంతి పండుగ ముగ్గుల ద్వారా ఇంటింటా ఆనందాన్ని పంచడమే కాకుండా రంగుల వ్యాపారులకు ఉపాధిని అందిస్తే అందిస్తూ సామాజికంగా ఆర్థికంగా కూడా ప్రాధాన్యతను సంచరించుకుంటుంది.



## ముగ్గుల పోటీ నిర్వహించే నిర్వాహకులే కరువయ్యారు

గుమ్మడిదల పారిశ్రామికవాడలో గతంలో సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందించేవారు. ప్రస్తుతం ఈ హైటెక్ యుగంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి వారి ప్రతిభను గుర్తించాలని ముగ్గుల పోటీలు నిర్వహించే నిర్వాహకులే కరువైనారు. ముగ్గుల పోటీలు నిర్వహిస్తే ఈ హైటెక్ యుగంలోనైనా తమ ముగ్గుల ప్రతిభను చాటుకుంటామని మహిళలు వాపోతున్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి పారిశ్రామిక వాడలో ముగ్గుల పోటీలను నిర్వహించాలని మహిళలు కోరుతున్నారు.



# కానుకుంట పశువుల ఆరోగ్య కేంద్రంకి సుస్తి

- డాక్టర్ లేక ఇబ్బందులు
- పశువులకు రోగం వస్తే మృత్యువాతనే

**గుమ్మడిదల,జనవరి 8 (సిరి న్యూస్) :**డాక్టర్ లేకపోవడంతో పశువుల ఆసుపత్రికి సుస్తి చేసింది. గుమ్మడిదల మండల పరిధిలోని మారుమూల గ్రామమైన కానుకుంట గ్రామంలో పశువుల ఉప ఆరోగ్య కేంద్రం భవనం శిథిలావస్థకు చేరడంతో పాటు డాక్టర్ అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతం పూర్తిగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం నిత్యం వ్యవసాయంతో పాటు పశుసంపదను పోషించుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. గ్రామంలో పశువులకు ఏమైనా రోగాలు వస్తే డాక్టర్ అందుబాటులో లేకపోవడం మూలాన మృత్యువాత పడవలసిన పరిస్థితి ఎదురవుతుందని గ్రామస్తులు తెలిపారు. పశువులకు ఏదైనా చికిత్స అవసరం ఉంటే ఆరు కిలోమీటర్ల మేర నడిచిపోయి గుమ్మడిదలలోని ఆరోగ్య కేంద్రంలో పశువులను చికిత్స చేయించి తీసుకురావాల్సిన పరిస్థితి వస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఈ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది మందులు సైతం అందుబాటులో లేవని తెలిపారు. ఈ గ్రామంలో పశువుల ఆసుపత్రి అందుబాటులోకి వస్తే మొల్లెగూడెం, వీరారెడ్డిపల్లి, రామ్ రెడ్డి బావి గ్రామాల ప్రజల రైతులకు ఎంతో మేలు కలుగుతుంది.













- జెడ్పీటీసీ టికెట్ కోసం ముమ్మర యత్నాలు
- అధిష్టానం చుట్టూ నాయకులు చక్కర్లు
- హత్నూరలో జెడ్పీటీసీ బరిలో నిలిచేదెవరో
- బలమైన అభ్యర్థులను దింపేందుకు పార్టీల కసరత్తు

# రిజర్వేషన్ ఖరారయ్యేది
# ఓసీ నా? బీసీ నా?

**హత్నూర, జనవరి 8 (సిరి న్యూస్):** ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీ,జెడ్పీటీసీ ఎన్నికల వైపు దృష్టి సారించింది. అందుకు సంబంధించిన రిజర్వేషన్ల కేటాయింపు పనిలో నిమగ్నమైంది.కాంగ్రెస్ నుండి బరిలో నిలిచేందుకు సన్నద్ధం కావాలంటూ ఇది వరకే పార్టీ శ్రేణులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.పార్టీ తరపున బలమైన అభ్యర్థులను పోటీలో నిలపాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో హత్నూర మండలంలో జెడ్పీటీసీగా బరిలో నిలిచేందుకు ఉవ్విళ్లూరుతున్న కొందరు ఆశావహులు టికెట్ కోసం పార్టీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. సీటు దక్కించుకోవడం కోసం ఉరుకులు,పరుగులు పెడుతున్నారు. బిసీలకు 42శాతం రిజర్వేషన్ అమలును దృష్టిలో పెట్టుకొని జెడ్పీటీసీ స్థానం బిసి వర్గానికి వస్తుందనే ఊహాగానాలు ఉన్నప్పటికీ ఓసీలకే ఆ అవకాశం మెండుగా ఉన్నట్లు తెలుస్తుంది.దీంతో ఈ సారి ఎలాగైనా జెడ్పీటీసీ స్థానం దక్కించుకోవాలనే పట్టుదలతో ఓసీ వర్గం నాయకులు పార్టీ పెద్దల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.కొందరు నాయకులు వారికున్న అంగబలం,అర్ధబలం,రాజకీయ పలుకుబడిని అస్త్రాలుగా మలుచుకుని జెడ్పీటీసీ టికెట్ ను సొంతం చేసుకోవడం కోసం సర్వశక్తులు ఒడ్డుతున్నారనేది సమాచారం.జెడ్పీటీసీ టికెట్ దక్కించుకోవడం కోసం ఆశావహులందరూ గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.అందుకు ఓసీ నాయకులంతా టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డితో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.పార్టీ అధిష్టాన వర్గంతో చర్చించి జెడ్పీటీసీ రిజర్వేషన్ ఓసీ కి వచ్చే విధంగా చూడాలని వారికి విజ్ఞప్తి చేసినట్లు వినికిడి.నిన్నటి వరకు ఐదేళ్ళ పాటు బిసీ నాయకుడే జెడ్పీటీసీ గా పదవీ కాలం పూర్తి చేసుకోవడంతో ఈ సారి కచ్చితంగా (ఓపెన్ కేటగిరీ కింద) ఓసీ లకే జెడ్పీటీసీ టికెట్ వస్తుంది అనే చర్చ జోరుగా సాగుతోంది.అదే గనుక జరిగితే బిసిలు పోటీలో నిలబడకుండా ఓసీలకు జెడ్పీటీసి సీటు త్యాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనే అభిప్రాయం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతుంది.

### జెడ్పీటీసీ రిజర్వేషన్ ఓసీ వర్గానికి కేటాయిస్తే పోటీలో

టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎంఏ.హకీం, చిక్ మద్దూర్ శ్రీనివాస్ రెడ్డి,రంజిత్ రెడ్డి, నస్తీపూర్ శ్రీనివాస్ రెడ్డిలు జెడ్పీటీసీ రేసులో ఉన్నట్టు తెలుస్తోంది.

### శ్రీనివాస్ రెడ్డి చిక్ మద్దూర్



చిక్ మద్దూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి జెడ్పీటీసీ రేసులో ఉన్నట్లు సమాచారం.వీరికి బీఆర్ఎస్ లో పదేళ్లపాటు పార్టీ మండలాద్యక్షుడిగా పని చేసిన అనుభవం వుంది.మాజీ ఎమ్మెల్యే చిలుముల మధన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు.మధన్ రెడ్డి బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరడంతో వారితో పాటు శ్రీనివాస్ రెడ్డి సైతం కాంగ్రెస్ లో చేరారు.ఇటీవల నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో వారి భార్యను కాంగ్రెస్ పార్టీ బలపరచగా సర్పంచిగా విజయాన్ని అందించి అధిష్టానంతో శభాష్ అనిపించుకున్నాడు.

### రంజిత్ రెడ్డి బోర్పట్ల



బోర్పట్ల గ్రామానికి చెందిన రంజిత్ రెడ్డి సైతం జెడ్పీటీసీ టికెట్ ను ఆశిస్తున్నట్లు వినికిడి.కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి తానెంతో కృషి చేశారు.టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డికి నమ్మిన బంటు.వారి వెన్నంటే ఉంటూ పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంతో చురుకుగా పాల్గొని మంచినాయకుడిగాతనకంటూ ఓ ముద్ర వేసుకున్నారు.

### శ్రీనివాస్ రెడ్డి నస్తీపూర్



నస్తీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి జెడ్పీటీసీ టికెట్ కోసం ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి కాంగ్రెస్ లో ఉన్న సమయంలో వారి వెంటే ఉండి పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు.కష్టకాలంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బాధ్యతను తన భుజాలపై వేసుకుని నడిపించాడు.పార్టీ కార్యక్రమాలకు అయ్యే ఖర్చునంతా తానే భరించి ముందుకు సాగాడు.సునిత లక్ష్మారెడ్డి పార్టీ మారినప్పటికీ తాను మాత్రం కాంగ్రెస్ లోనే కొనసాగుతూ పార్టీ అభ్యున్నతి కోసం శ్రమిస్తున్నారు.

### జెడ్పీటీసీ టికెట్ ఆశిస్తున్న బిసి నాయకుల్లో కొందరు

### కొన్యాల వెంకటేశం



దౌల్తాబాద్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి కొన్యాల వెంకటేశం జెడ్పీటీసీ బరిలో ఉండేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా పార్టీ వర్గాల్లో మంచి గుర్తింపు ఉంది. ప్రజలందరితో కలుపుకు పోయే తత్వం అతని సొంతం. పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా ఉన్న రోజుల్లో కాంగ్రెస్ ను వీడి వెళ్ళలేదు.కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపి పార్టీ బలోపేతానికి కృషి చేశాడు.నియోజకవర్గం ఇంచార్జి ఆవుల రాజిరెడ్డితో మంచి సన్నిహిత సంబంధం ఉంది.

### కర్రె కృష్ణ సాదుల్ నగర్



సాదుల్ నగర్ గ్రామానికి చెందిన కర్రె కృష్ణ జెడ్పీటీసీ టికెట్ ను ఆశిస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం ఇతడు కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షుడిగా పనిచేస్తున్నారు.గత కొన్నేళ్లుగా రాజకీయ రంగంలో తనకంటూ ఓ ముద్ర వేసుకున్నారు.ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా కాంగ్రెస్ ను వీడకుండా పార్టీ అభ్యున్నతి కోసం ఎంతో శ్రమించారు.

### ఎంఏ.హకీం దౌల్తాబాద్



విద్యార్థి దశ నుండి ఎంతో రాజకీయ అనుభవం ఉన్న ఎం.ఏ హకీమ్ జడ్పిటిసి టికెట్ ను ఆశిస్తున్నట్లు తెలుస్తోది. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో పదవులు చేపట్టి టిడిపిని వీడి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ బలోపేతానికి ఎంతో శ్రమించి పెద్దల మన్ననలు పొందారు.టిపిసిసి మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తూ,నియోజకవర్గ ఇన్చార్జ ఆవుల రాజిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా,పార్టీ కార్యకర్తల వెన్నంటే ఉంటూ ముందుకు సాగుతున్నాడు.

### రాజెందర్ చందాపూర్



చందాపూర్ గ్రామానికి చెందిన రాజెందర్ సైతం జడ్పిటిసి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. మాజీ ఎమ్మెల్యే చిలుముల మధన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు.ఎన్నికల్లో ఎంత ఖర్చైనా పెట్టుకునే ఆర్థిక స్థోమత గలవాడు.సౌమ్యుడిగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది.

### సత్యం కొన్యాల



కొన్యాల గ్రామానికి చెందిన సత్యం కూడా జెడ్పీటీసీ టికెట్ ను ఆశిస్తున్న వారిలో ఒకరు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిగా ప్రజల్లో పేరుంది.అతడి భార్య సుజాత ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో సర్పంచిగా గెలుపొందారు.ఈమె ఇదివరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా పని చేసింది.మంచి వాక్చాతుర్యం కలవారు.





# మేడారం రావాలని కేసీఆర్‌కు ఆహ్వానం



- సమ్మక్క సారలమ్మ జాతర ఆహ్వాన పత్రిక ఇచ్చిన మంత్రులు కొండాసురేఖ, సీతక్క
- తప్పకుండా వస్తామని కేసీఆర్ దంపతులు హామీ
- చీరె, సారెలు సమర్పించి స్వాగతం పలికిన కేసీఆర్ దంపతులు
- 'బాగున్నరా అమ్మ'.. ఇంటికొచ్చిన మహిళా మంత్రులకు కేసీఆర్ ఆత్మీయ పలకరింపు

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్ : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గురువారం తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు. రాష్ట్ర దేవదాయ ధర్మదాయ, అటవీ శాఖల మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క గురువారం ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి వెళ్లి, వారిని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు రావాలని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. మరికొద్ది రోజుల్లో మేడారం జాతర ప్రారంభం కానుండటంతో జాతరను సందర్శించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి అనంతరం మహిళా మంత్రులు తిరుగు ప్రయాణం అయ్యారు. అంతకుముందు మహిళా మంత్రులు ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం దగ్గర వాహనాలు దిగగానే మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ వారికి పుష్పగుచ్ఛాలు అందించి సాదరంగా ఆహ్వానించారు.

# మంచిగా సదువుకోండి.. బిడ్డ!

- పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సాయం
- మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న కేసీఆర్
- ప్రమాదవశాత్తూ తండ్రులను కోల్పోయిన ఇద్దరు బడుగు బిడ్డలకు కేసీఆర్ భరోసా
- బీటెక్ ఇంజనీరింగ్ చదువు పూర్తి కోర్సుకు ఫీజు చెల్లింపు..
- విడివిడిగా చెక్కులు అందజేత

ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్ : విద్యుత్ ప్రమాదంలో ఇటీవల మరణించిన ఎర్రవెల్లి గ్రామ నివాసి పేద రైతు చిన్రాజు సత్తయ్య కుమారుడు, స్థానిక ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ చదువుతున్న నవీన్, అదే గ్రామానికి చెందిన, ప్రమాదవశాత్తూ కొన్ని సంవత్సరాల క్రితం మరణించిన మరో పేద రైతు పెద్దోళ్ల సాయిలు కొడుకు, బీటెక్ చదువుతున్న అజయ్‌లను చేరదీసి వారి ఇంజనీరింగ్ చదువు పూర్తి కాలపు ఫీజులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చెల్లించారు. వారికి అవసరమయ్యే పుస్తకాలు, కంప్యూటర్ల కోసం కూడా ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు వారికి విడివిడిగా చెక్కులు అందించారు. "కష్టపడి మంచిగా చదువుకోండి బిడ్డా.. మీరు కష్టపడి గొప్ప స్థాయిని చేరుకోవాలి. ఫీజుల కోసం భయపడొద్దు. ఏ సమస్య వచ్చినా నేనున్నా.." అంటూ భరోసా నిస్తూ కేసీఆర్ ఆశీర్వదించారు. కాగా.. విద్యుత్ ప్రమాదంలో మరణించిన చిన్రాజు సత్తయ్య కుటుంబానికి సంబంధిత విద్యుత్ శాఖ నుంచి చట్టపరంగా అందే ఆర్థిక తదితర సాయం గురించి పర్యవేక్షించి వారికి న్యాయం జరిగేలా చూడాలని తన వ్యక్తిగత కార్యదర్శి నాగేందర్ రెడ్డిని కేసీఆర్ గారు ఆదేశించారు. కాగా.. కుటుంబ పెద్దను కోల్పోయిన తమను గుర్తించి, ఆదరించి, ఆర్థికంగా ఆదుకుని, తమ పిల్లల చదువు, భవిష్యత్తు గురించి ఆలోచన చేసిన కేసీఆర్ గారికి పిల్లల తల్లులు చేతులెత్తి తమ కృతజ్ఞతను చాటుకున్నారు. తమ చదువుకోసం భరోసాగా నిలిచిన కేసీఆర్ కి ఎర్రవెల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.





# శిరస్త్రాణం.. శ్రేయస్కరం

- హెల్మెట్ ధరించడం ప్రాణానికి భద్రత?
- పారిశ్రామిక వాడలో కనిపించని రోడ్డు భద్రతా వారోత్సవాలు
- జాతీయ రహదారిపై అవగాహన కల్పించడం అవసరం
- మహిళలలో చైతన్యం రావాలి

**(గుమ్మడిదల సిరి న్యూస్) :** గుమ్మడిదల పారిశ్రామిక వాడ ప్రాంతంలో తరచు ఏదో ఒక ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. అదేవిధంగా జాతీయ రహదారి 765 డి పైన నిత్యం వాహనదారుల రద్దీ ఎప్పుడు ఉంటుంది ప్రమాదాలు చోటు చేసుకుంటూనే ఉంటాయి కానీ భద్రత వారోత్సవాల సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పించిన సందర్భాలు కనిపించడం లేదని చెప్పవచ్చు. రోడ్డు భద్రత వారోత్సవాల పేరుతో హెల్మెట్ నిబంధనలను మరింత కఠిన తరం చేసింది. ఇకపై ద్విచక్ర వాహనం నడిపితే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని స్పష్టం చేసింది. హెల్మెట్ లేకుంటే భారీ జరిమానాలు, లైసెన్స్ తొలగించడం, అవసరమైతే శాశ్వతంగా రద్దు వరకు చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వ లక్ష్యమని చెప్తున్నా ఈ నిర్ణయంపై ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తం అవుతుంది. హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాలను నుంచి ప్రాణాలు రక్షించబడుతున్నది నిరూపితమైన సత్యం. కానీ ప్రజలకు ముందుగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే. హెల్మెట్ ఎందుకు అవసరం, ఎలా ధరించాలి వంటి అంశాలపై సరైన సమాచారం లేకుండా నేరుగా ఫైన్లు విధించడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతుంది.



రోడ్డు భద్రత అనేది శిక్షలతో కాదు చైతన్యంతో సాధ్యమవుతుందని వాహనదారుల నుండి వినిపిస్తున్న అభిప్రాయాలు.

### హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయము నుండి బయటపడవచ్చు

హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదం జరిగిన సందర్భంలో ప్రాణాపాస్థితిలో నుండి బయటపడవచ్చు అని వైద్యులు చెబుతున్నారు. వైద్య నిపుల అభిప్రాయం ప్రకారం హెల్మెట్ ధరించడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో తలకు తగిలిన గాయాల తీవ్రత ఘననీయంగా తగ్గుతుందని తెలుపుతున్నారు. ప్రాణనష్టం నుండి భయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటున్నాయి. ప్రమాద తీవ్రత తగ్గి వికలాంగతను నివారించవచ్చు. కుటుంబాలు అనుకోని విషాదాల నుంచి రక్షణ పొందుతాయి.

### హెల్మెట్ ధరించడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి

హెల్మెట్ ధరించడం వలన సమస్యలు ఎదురవుతున్నాయని ద్విచక్ర వాహనదారులు వాపోతున్నారు. హెల్మెట్ వలన కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని ప్రజల వాదిస్తున్నారు. వెనుక నుంచి వచ్చే వాహనాల శబ్దం స్పష్టంగా వినిపించకపోవడం. రోడ్డు దాటేటప్పుడు దృష్టి పరిమితం కావడం. నగరాల్లో చిన్న పనులకు వెళ్లేటప్పుడు హెల్మెట్ భారం అవుతుంది. చేతిలో లేదా వాహనానికి తగిలించుకొని తిరగడం



వల్ల అసౌకర్యం కలుగుతుంది. హెల్మెట్ నిబంధనలు అమలులో జరిమానాలు ప్రజలపై ఆర్థిక భారంగా మారుతాయన్న ఆరోపణలు ఉన్నాయి. భద్రత పేరుతో విధించే ఫైన్లు ప్రభుత్వ ఆదాయ మార్గంగా మారుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేకంగా మధ్యతరగతి కూలీ వర్గాలపై ఈ జరిమానాల ప్రభావం ఎక్కువగా పడుతుందని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

### హెల్మెట్ ధరించకపోతే శిక్షించడం కాదు అవగాహన పరచడం అవసరం

హెల్మెట్ ధరించకపోతే శిక్షించడం, జరిమానాలు విధించే కన్నా ముందు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉంది. కాలేజీలలో పాఠశాలలలో విద్యార్థులకు అవగాహన కలిగించిన అనంతరం గ్రామాలలో మహిళలకు హెల్మెట్ గురించి అవగాహన కలిగిస్తే తప్పకుండా తమ భర్తలు బయటకు వెళ్లి సమయంలో హెల్మెట్ పెట్టుకొని వెళ్ళండి అని చెప్పి హెల్మెట్ ఇచ్చి పంపించడం జరుగుతుంది. ప్రభుత్వం తీసుకుంటున్న ఉద్దేశం ప్రశంసనీయమైనప్పటికీ ప్రజలపై బలవంతంగా కాకుండా అవగాహనతో భద్రత సాధిస్తేనే దీర్ఘ కాలిక ఫలితాలు ఉంటాయి.రోడ్డు భద్రత అనేది ప్రభుత్వం, ప్రజలు కలిసి సాధించవలసిన బాధ్యతగా మారాలి.

# సిరి దినపత్రిక 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లీ రవీందర్

**అమీన్ పూర్, జనవరి 8 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధి బీరంగూడ లో ఉన్న తన నివాసంలో సిరి దినపత్రిక 2026 క్యాలెండర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్ ఆవిష్కరించారు, ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ అనతి కాలంలోనే అత్యంత ఆదరణతో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పాటుపడుతున్న సిరి డిజిటల్ దినపత్రిక దినదినాభివృద్ధి చెందాలని కోరారు, సిరి దినపత్రిక వచ్చి కేవలం ఏడాది కాలంలోనే పెద్ద పత్రికలకు దీటుగా వార్తలను ప్రచురితం చేస్తూ, ప్రస్తుతం పత్రికల్లో వస్తున్న వార్తల ద్వార ప్రభుత్వం అధికారులు స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు అని వారన్నారు, ప్రభుత్వం చేపట్టిన మంచి పనులతో పాటు ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను ఎత్తిచూపి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ, నిరంతర ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా సిరి దినపత్రిక ప్రజల పక్షాన ఉంటుందని తెలిపారు.





### జోగిపేటలో సీఐ అనిల్ కుమార్ చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరణ

**అందోల్ జనవరి 8 (సిరి న్యూస్) :** జోగిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ అనిల్ కుమార్ చేతుల మీదుగా సిరి క్యాలెండర్ ఆవిష్కరణ చేశాడు. ఈ కార్యక్రమంలో సిరి రిపోర్టర్ జెల్ల బాగయ్య ,బుచ్చయ్య, మల్లేశం గౌడ్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారులు క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

## రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు ఆహ్వానం పలికిన సీజీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు

గుమ్మడిదల, జనవరి 8 (సిరి న్యూస్): క్రీడాకారులు ప్రతి ఒక్కరూ ఈ క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సూచించారు. ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు గుమ్మడిదలలో సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలకు ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి గురువారం ఆయన నివాసంలో ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు ఈ క్రీడోత్సవాలను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను ప్రదర్శించి విజయకేతనం ఎగురవేయాలని క్రీడాకారులను కోరారు. యువతకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. యువతలో ఆత్మ విశ్వాసం, జట్టు భావన, ఆరోగ్య స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడలకు ప్రాధాన్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. స్వామి వివేకానంద స్ఫూర్తిగా సిజిఆర్ ట్రస్ట్ యువత కోసం క్రీడా పోటీలను నిర్వహించడం ఆదర్శనీయమని అభినందించారు. యువత ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. 12వ తేదీ జరిగే ముగింపు కార్యక్రమానికి కార్యక్రమానికి హాజరై విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిన్నారం వెంకటేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, సంతోష్ రెడ్డి, యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ట్రస్టు సభ్యులు చెన్నం శెట్టి సూర్యనారాయణ, సత్యనారాయణ, పొన్నాల మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు, కరుణాకర్ గౌడ్, భాస్కర్, జయపాల్ రెడ్డి, జుబేర్, వర్షిత్ రెడ్డి ,రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరాలి

## కవిత పేటబోయే నూతన పార్టీని స్వాగతిస్తున్నాను మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**నర్సాపూర్ జనవరి 8 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురలీధర్ యాదవ్ నివాసంలో గురువారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధిక మెజారిటీతో బీజేపీ జెండా ఎగరాలని మున్సిపాలిటీ సీటును కైవసం చే అన్నారు గతంలో గెలిచిన కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు నర్సాపూర్ లో ఎలాంటి అభివృద్ధి చేయలేరు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో నర్సాపూర్ జాతీయ రహదారి నిర్మాణం అయిందని జాతీయ రహదారులు మరింత విస్తరిస్తామని అన్నారు గ్రామాలు పట్టణాలు అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావలసి ఉందని ప్రస్తుతం రాజకీయాలలో ఆన్ పార్లమెంటరీ భాష కొనసాగుతుందని అది మంచి పద్ధతి కాదని అన్నారు కల్వకుంట్ల కవిత పెట్టబోయే నూతన పార్టీని స్వాగతిస్తున్నానని బీజేపీ పార్టీ మెదక్ ఎంపీ పరిధిలో అన్ని. మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురలీధర్ యాదవ్ జిల్లా ఇంచార్జ్ నర్సింహా రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్న రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ సురేష్ , మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, గోద రాజేందర్ ఎరుకల యాదగిరి లతా రమేష్ యాదవ్ మాజీ ఎంపీపీ రమణ రావు ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పెద్ద రమేష్ గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు జిల్లా కార్యదర్శి ఆంజనేయులు గౌడ్ పట్టణ అధ్యక్షులు చంద్రయ్య మండల అధ్యక్షుడు నాగేష్ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.



### అమీన్పూర్, రామచంద్రాపురం కేంద్రాలుగానే

# బల్దియా సర్కిల్ కార్యకలాపాలు




- అమీన్పూర్, తెల్లాపూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- జీహెచ్ఎంసీ కమిషనర్ ను కలిసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు , జనవరి 8, సిరి న్యూస్):** పరిపాల వికేంద్రీకరణ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టిన నూతన డివిజన్ల ఏర్పాటులో భాగంగా పటాన్ చెరు నియోజకవర్గంలోని తెల్లాపూర్, అమీన్పూర్ పరిధిలో మరో రెండు నూతన డివిజన్లు ఏర్పాటు చేయాలని.. ప్రజల సౌకర్యార్థం పటాన్ చెరు, రామచంద్రాపురం కేంద్రాలు గానే సర్కిల్ కార్యకలాపాలు కొనసాగించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్ లోని జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్రతో పాటు నియోజకవర్గ కేంద్రంగా కలిగిన పటాన్ చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి పటాన్ చెరు సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్ కు తరలించడం జరిగిందని,వి కార్యాలయాన్ని స్థానికంగానే కొనసాగించాలని..లేనిపక్షంలో ప్రజలతో పాటు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు నెలకొంటాయని గతంలోనే కమిషనర్ కు విన్నవించి నట్లు తెలిపారు. దీంతోపాటు అమీన్పూర్ కేంద్రంగా నూతనంగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాన్ని రామచంద్రపురం కేంద్రంగా కొనసాగించాలని కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. పై రెండు అంశాల పైన కమిషనర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని.. అతి త్వరలో ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు అతి త్వరలో వెలువడనున్నట్లు తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా అమీన్పూర్, బీరంగూడ డివిజన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, పాత అమీన్పూర్ మండల పరిధిలోని ఎనిమిది గ్రామాలను కలిపి కిష్టారెడ్డిపేట తో ఒక డివిజన్.. తెల్లాపూర్ డివిజన్ పరిధిలో మరొక నూతన డివిజన్ ఏర్పాటు చేయాలని ఆయన కమిషనర్ కు విన్నవించారు. నూతన డివిజన్లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు కమిషనర్ కర్ణన్ ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు.




# గురు గంగాధర మహా స్వామి జయంతి

- నూతన సర్పంచులకు ఆశీర్వాద మహోత్సవం

**సదాశివపేట. జనవరి 8 (సిరి న్యూస్)** :సదాశివపేట మండలం తంగడపల్లి గ్రామంలో వెలిసినటువంటి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం గురు గంగాధర మహాస్వామి ఆశ్రమం జంగమయ్య గుట్ట క్షేత్రంలో గురు గంగాధర మహాస్వామి జయంతిని పురస్కరించుకొని, గోపూజ నూతనంగా గురువు మందిర ద్వారపూజ గురువు పాదుకలకు విశేషమైనటువంటి అభిషేక పూజా కార్యక్రమం ష.బ్ర 108 శివయోగి శివాచార్య మహాస్వామి కరకమలములచే నిర్వహించడం జరిగింది. తదుపరి ఆశ్రమ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఎన్నుకోబడినటువంటి వీరశైవ లింగాయత్, ఆశ్రమ భక్తులు సర్పంచులుగా ఉపసర్పంచులుగా వార్డు మెంబర్లుగా గెలుపొందిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని అప్పగారు వారందరినీ శాలువతో సత్కరించి మంగళ ఆశీస్సులు అందజేశారు. తదుపరి ఆశ్రమ 30వ వార్షికోత్సవం ఫిబ్రవరి 2 నుండి ఫిబ్రవరి 8 వరకు నిర్వహించే విశేష కార్యక్రమాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మహబూబ్నగర్ జిల్లా పలు రకాల జిల్లాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్లు వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా సభ్యులు,సదాశివపేట వీరశైవ సమాజం సభ్యులు అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు




## ఎమ్మెల్యేని కలిసిన గొల్లగూడెం నూతన సర్పంచ్



**సదాశివపేట. జనవరి 8 (సిరిన్యూస్) :** సదాశివపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో నూతనంగా గెలుపొందిన గొల్లగూడెం సర్పంచ్ మునిగే సుజాత నవీన్ కుమార్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గొల్లగూడెం సర్పంచ్ కు ఎమ్మెల్యే శాలువా వేసి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గొల్లగూడెం సర్పంచ్ మునిగే సుజాత నవీన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచుకొని గొల్లగూడెం ప్రజలు మరొకసారి తమకు అవకాశం ఇచ్చారని, గొల్లగూడెం గ్రామాన్ని మరింతగా అభివృద్ధి వైపు తీసుకెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొలుకూరి అశోక్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు నీరడి సర్వేషం, గ్రామ వార్డు మెంబర్లు, ఎరుకల సంఘం అధ్యక్షులు గోపాల్, మహిపాల్, రవి అశోక్, ప్రవీణ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కానుకుంటలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయండి

- ఎమ్మెల్యేను కోరిన కానుకుంట గ్రామ యువకులు
- కానుకుంట రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టాలని వినతి



**గుమ్మడిదల, జనవరి 8 (సిరి న్యూస్) :** కానుకుంట గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ యువకులు ఎమ్మెల్యేలు కోరారు. గురువారం గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట గ్రామ శివాజీ యువసేన సభ్యులు పఠాన్ చెరువు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ని కలిసి గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోలినట్లు శివాజీ యువసేన సభ్యులు తెలిపారు. అదేవిధంగా గుమ్మడిదల నుండి కానుకుంట రోడ్డు ప్రమాదకరంగా మారిందని మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు. అందుకు ఎమ్మెల్యే స్పందించి గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటు చేయిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రోడ్డు పనులను త్వరలో పూర్తి చేయిస్తానని తెలిపారని అన్నారు. యువకులు అంతా గ్రామంలో ఐక్యంగా ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించినట్లు తెలిపారు. శివాజీ యువసేన అధ్యక్షులు ఎల్లబోయిన ప్రేమ్ దాస్, వార్డ్ సభ్యులు చౌదరి శ్రీకాంత్ రెడ్డి, పూర్ర సురేష్, రావుల మహేష్ పూడూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి సోమొల్ల యాదగిరి, కార్యదర్శులు కంకర మహేష్, ఎల్లబోయిన గురుప్రసాద్, పూర్ర గోపాల్, ఎల్లబోయిన భరత్, ఏలూరి రమేష్, కుమ్మరి అనిల్, కుమార్ ప్రవీణ్, తలారి శివ గణేష్, జుర్రు మణికంత తారీతరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు



**గుమ్మడిదల, జనవరి 8 (సిరి న్యూస్):** పార్టీ అభివృద్ధి చెందాలంటే కార్యకర్తలే పట్టుకొమ్మలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గురువారం ట్రస్టు కార్యాలయంలో గుమ్మడిదల గ్రామానికి చెందిన బైండ్ల శ్రీనివాస్, బైండ్ల రాకేష్, బైండ్ల సురేష్, బైండ్ల మహేష్, బైండ్ల అఖిల్ కు రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నాయకత్వంపై నమ్మకంతో పార్టీలో యువకులు చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, చెన్నం శెట్టి సూర్యనారాయణ, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, వాసు దేవ రెడ్డి, ఆంజనేయులు, బాల్ రెడ్డి, మొగులయ్య, భాస్కర్, కరుణాకర్ గౌడ్, బీరప్ప పాల్గొన్నారు.

# మెల్లూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్



**వెల్దుర్తి,జనవరి 08,( సిరి న్యూస్) :** అంగన్‌వాడీ కేంద్రానికి పిల్లల హాజరు శాతాన్ని వంద శాతం పెంచేలా కృషి చేయాలని వెల్దుర్తి మండలం మెల్లూరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రం సందర్శనలో సర్పంచ్ రంగారెడ్డి తెలిపారు. బుధవారం మండలం లోని మెల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం లో చిన్నారులకు అన్న ప్రాసాన కార్యక్రమానికి అయినా ముఖ్యఅతిథిగా పాల్గొని అంగన్వాడి సెంటర్ పనితీరును, చిన్నారుల ఆరోగ్య,స్థితిగతులను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలోని వసతులను, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహార నాణ్యతను స్వయంగా రుచి చూసి పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ గుడ్లు, పాలు అందుతున్నాయా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీలు, బాలింతలకు పంపిణీ చేసే 'బాలామృతం' మరియు ఇతర రేషన్ సక్రమంగా అందుతోందని నిర్ధారించుకున్నారు. కేంద్రంలోని స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. కేంద్రం ఆవరణను మరియు వంట గదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. చిన్నారులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని సిబ్బందికి చెప్పారు.కేంద్రంలో ఉన్న ఆట వస్తువులను పరిశీలించి, అవి పిల్లలకు సురక్షితంగా ఉన్నాయో లేదో చూశారు. చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, ప్రాథమిక క్రమశిక్షణ నేర్పించాలని కోరారు స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న సరుకుల గడువు తేదీలను స్వయంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు విధిగా సమయపాలన పాటించాలని. కేంద్ర నిర్వహణలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి లేదా పంచాయతీ దృష్టికి తీసుకురావాలన్నారు.పిల్లల ఎదుగుదలను గమనిస్తూ ప్రతి నెల వారి బరువు, ఎత్తు వివరాలను నమోదు చేయాలని, చిన్నారులకు వేయాల్సిన టీకాలపై తల్లులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం, పప్పు దినుసుల నాణ్యత సంతృప్తికరంగా ఉందని ఆయన తెలిపారు. కేంద్రానికి అవసరమైన చిన్న చిన్న త్వరలోనే చేయిస్తామని హామీ ఇచ్చారు. చిన్నారుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలని సిబ్బందిని కోరారు. అనంతరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది. సర్పంచ్ ను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో , వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీశ్రీ చాముండేశ్వరి మాత 43వ వార్షికోత్సవాలు



**చిలిపిచేడ్ జనవరి 8( సిరి న్యూస్) :** చిలిపిచేడ్ మండలం చిట్కుల్ లోని మంజుల తీరంలో వెలిసిన శ్రీ శ్రీ చాముండేశ్వరి మాత 43వ వార్షికోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కాలున్నాయి శనివారం వరకు జరిగే నీ వేడుకలకు ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ప్రతి ఏటా వార్షికోత్సవం, శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహిస్తామని ఆలయ నిర్వహించారు. భక్తుల కోసం ప్రత్యేక పూజలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**తూప్రాన్ జనవరి 8 సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో గురువారం రోజు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన గోపాల్ కిష్టయ్య శ్యామల లకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి లక్ష 11 వేల రూపాయల చెక్కు ల ను పంపిణీ చేసిన సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఎంతగనో ఉపయోగ పడుతుంది అని సంతోష్ రెడ్డి అన్నారు చెక్కులు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి మాజీ సర్పంచ్ రమేష్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండగకి ఊరెళితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి

- డీఎస్పీ నరేందర్ గౌడ్




**తూప్రాన్ జనవరి 8 సిరి న్యూస్) :** తూప్రాన్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉద్యోగస్తులు వ్యాపారులు ఇంటికి తాళం వేసి గ్రామాలకు వెళ్లతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు నిఘా తోపాటు సీసీ కెమెరా ల నిఘా ఉంటుందని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు తాళం వేసిన ఇంట్లో బంగారు ఆభరణాలు సాధ్యమైనంత వరకు లేకుండా చూడాలని ఆయన తెలిపారు సెలవు రోజులలో దొంగతనాలు చేసే దొంగలు తాళం వేసి ఇంటి నే టార్గెట్ చేస్తారని దొంగతనం జరిగిన తరువాత బాధపడితే ప్రయోజనం ఉండదని పోలీసులు దొంగలను వెతికి అరెస్టు చేసి కోర్టులో ఆభరణాలు డిపాజిట్ చేసి కోర్టు నుండి ఆభరణాలు తీసుకోవలసిన పరిస్థితి ఉంటుంది కాబట్టి మీరు సహకరించి పోలీసుల సూచనలు పాటించి మీ ఆభరణాలకు డబ్బులకు మీరే బాధ్యతగా జాగ్రత్త వహించాలని స్కూలు కాలేజీలకు సంక్రాంతి పండగ సెలవులు ఇస్తారు కాబట్టి గాలిపటాలు ఎగిరేసే క్రమంలో చైనా మాంజా వాడకుండా తల్లిదండ్రులు పెద్దలు జాగ్రత్త పడాలి విద్యుత్ స్తంభాలు లేని ప్రదేశాలలో గాలిపటాలు ఎగరవేయాలి బిల్డింగ్ ల పైన చిన్నారులు గాలిపటాలు ఎగరవేసే సమయంలో చిన్నారుల పట్ల జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలి తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ సూచించారు

# యువకుడి ఆత్మహత్య



**తూప్రాన్ జనవరి 8 సిరి న్యూస్) :** తూప్రాన్ పట్టణం లోని నిజామాబాద్ వెంచర్ లో మన్నే చందు అనే యువకుడు గురువారం రోజు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది తూప్రాన్ మండలం ఇమాంపూర్ కు చెందిన మన్నె యాదిగిరి గత కొంతకాలం గా తూప్రాన్ లో ఇల్లు నిర్మించుకొని భార్య ఇద్దరు కుమారులతో ఉంటున్నారు ఆయన పెద్ద కుమారుడు మన్నె చందు 22 సంవత్సరాల యువకుడు కడుపునొప్పి బాధను భరించలేక తూప్రాన్ ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరివేసుకొని హత్మహత్యకు పాల్పడ్డాడని ఎన్ని ఆస్పత్రులు తింపిన కడుపునొప్పి తగ్గకపోవడంతో ఈరోజు ఈ పరిస్థితి జరిగిందని కుటుంబీకులు తెలిపారు తూప్రాన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి తరువాత కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని తూప్రాన్ ఎస్ఐ జ్యోతి తెలిపారు

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కాలకల్ బాలికలు ఎంపిక





రాష్ట్రస్థాయి లో నిర్వహించే కోకో పోటీలకు మండలంలోని కాళ్ళకల్ ఉన్నత పాఠశాల బాలికలు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. పీఎం శ్రీ జిల్లాస్థాయి ఆటల పోటీలు జిల్లా కేంద్రం మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయిలో పిఎం శ్రీ పాఠశాలకు నిర్వహించిన క్రీడా పోటీలలో బుధ వారం జరిగిన కోకో పోటీలలో కాళ్ళకల్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు మున్ని కుమారి, ఖుషి కుమారి, భానుప్రియ లు రాష్ట్రస్థాయి కో కో పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ తెలిపినారు. కోకో పోటీలకు బాలికలు తృతీయ శ్రేణి, బహుమతి గెలుపొంది, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ చేతుల మీదుగా మెడల్స్ ను అందుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు వ్యాయామ ఉపాధ్యాయురాలు మరియు విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం అభినందించారు.





# చిలిపిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రమేష్ కు వీడ్కోలు



- చిలిపిచేడ్ పాఠశాలకు 2018లో జాయిన్ అయి నేడు వీడ్కోలు
- పాఠశాలకు వచ్చి ఆరు సంవత్సరాల ఆరు నెలలు అవుతుంది విద్యార్థులకు ఎంతో చదునుగా ఉన్నాడు

**చిలిపిచేడ్ జనవరి 8(సిరి న్యూస్) :** నేడు జిల్లా పరిషత్ హై స్కూల్ చిలిపిచేడు నందు జరిగిన శ్రీ డి రమేష్ సార్ కు వీడ్కోలు సమావేశంకు చిలిపిచేడ్ మండల్ విద్యాధికారి పి, విట్టల్ సర్ నూతనంగా గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్గా విజయం సాధించిన అనిల్ ఉప సర్పంచ్ శ్రీరాములు హాజరయ్యారు. రమేష్ సార్ ఈ పాఠశాలకు 2018 లో జాయిన్ అయి బయోసైన్స్ టీచర్గా ఆరు సంవత్సరాల ఆరు నెలలు బయోసైన్స్ బోధిస్తూ 2025 జనవరి నుంచి F.A.C HM గా పని చేస్తూ 2025 ఆగస్టులో GR. II. GHM గా ఇదే మండలం పక్కనే ఉన్న జడ్పీహెచ్ఎస్ చందూర్ కు పదోన్నతి పై వెళ్లారు. ఇక్కడ పనిచేసిన సమయం లో కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేశారు. గ్రామంలో మంచి పేరు తెచ్చుకున్నారు ఈ సమావేశానికి ప్రస్తుత HM. ధన మూర్తి అధ్యక్షత వహించగా ఏఏపిసి చైర్మన్ ఉమారాణి, ఎం ఈ ఓ పి విటల్, సీనియర్ ఉపాధ్యాయులు ఆదినారాయణ సార్, జి మల్లేశం, శేఖర్ సింగ్, రాజమల్లేశం, శ్రీనివాసరావు, నాగమణి, కవిత పాల్గొన్నారు. తోటి ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు రమేష్ సారకు ఘన స్వాగతం పలికారు.



# గ్రహణ మొర్రికి ఉచిత శస్త్ర చికిత్స





**మనోహరాబాద్, జనవరి 8. సిరి న్యూస్) :** గ్రహణ మొర్రికి , కాలిన గాయాలు, జన్యుపర లోపంతో ఉన్నవారికి పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ గ్రీన్ ల్యాండ్స్ సేవా భారతి లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెర్సీ మిషన్ సహకారంతో ఉచితంగా శస్త్ర చికిత్సలు మరియు ప్లాస్టిక్ సర్జరీ చేయుచున్నట్లు లైన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ గ్రీన్ ల్యాండ్, ప్రభుత్వ ఆయుర్వేదిక్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తెలంగాణ పోలీస్ అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ మధుకర్ స్వామి ఆధ్వర్యంలో అమెరికాకు చెందిన వైద్యులు హైదరాబాద్ ఓల్డ్ మల్లేపల్లి లోని సీతారాం బాగ్ ఈజ్ డాక్టర్ ఈశ్వర్ చంద్ చారిటబుల్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్సలు చేస్తారన్నారు. బాధితులు ఈ నెల 15వ తేదీ వరకు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు పేరు నమోదు చేయించుకోవాలన్నారు. తర్వా త ఈనెల 23, 24 తేదీల్లో స్క్రీనింగ్ పరీక్షలు హైదరాబాద్ లో నిర్వహిస్తారన్నారు. తదుపరి 25 నుండి ఫిబ్రవరి 10వ తేదీ వరకు శస్త్ర చికిత్సలు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తున్నారు. వివరాలకు సంప్రదించవలసిన సెల్ నెంబర్ 94406 11107 మరియు 9848241640 డాక్టర్ ఆర్ శ్రీనివాస్. లయన్ వైద్య భూషణ్ లను సంప్రదించాలని తెలిపారు.

# తూప్రాన్ పోలీస్ రోడ్డు భద్రత వారోత్సలు



**తూప్రాన్ జనవరి 8 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని హైవే నర్సాపూర్ బ్రిడ్జి వద్ద గురువారం రోజు జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సాయంత్రం వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని వాహనదారులకు పైనాపిల్స్ పూలు ఇచ్చి అవగాహన కల్పించడం జరిగింది హెల్మెట్ ధరించిన వారికి సన్మానం చేయడం జరిగింది వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించడం ప్రధానంగా రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు మలిగే సమయంలో ముందు వెనుక చూసుకోవాలని సూచించడం హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని సమయంలో ప్రమాదం జరిగినప్పుడు తలభాగం దెబ్బ తగలకుండా జాగ్రత్తగా మనల్ని కాపాడుతుందని మనకు ప్రాణానికి కవచంగా వాహనం నడిపే వారికి ప్రాణాలను కాపాడే విధంగా తోడుగా ఉంటుందని ఇంటి వద్ద మన కోసం మన కుటుంబం ఎదురు చూస్తుందని తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ జ్యోతి పోలీస్ సిబ్బంది వాహనదారులు ప్రజలు పాల్గొన్నారు

# నిరుపయోగంగా ఏవో వ్యవసాయ కార్యాలయం

**జనవరి 08(సిరి న్యూస్) :** మండల కేంద్రం వెల్దుర్తి లోని వ్యవసాయ శాఖ కార్యాలయం నిరుపయోగంగా మారింది. గత కొన్ని నెలలుగా మండల వ్యవసాయ అధికారి, విస్తరణ అధికారులు ఈ కార్యాలయం నుంచి కాకుండా వెల్దుర్తి గ్రామ శివారులో ఉన్న రైతు వేదికలో అక్కడి నుంచే అన్ని కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. దీంతో మండల రెవెన్యూ కార్యాలయం పక్కనే అందరికీ సులభంగా అందుబాటులో ఉన్న వ్యవసాయ కార్యాలయ భవనం వృథాగా మారింది. మండలంలో 23 జీపీల పరిధిలో ప్రతిరోజూ వందలాది మంది రైతులు వివిధ అవసరాల కోసం కార్యాలయాలకు వస్తుంటారు. అయితే కార్యాలయాన్ని సుమారు కిలోమీటర్ దూరం లో ఉన్న రైతు వేదికకు మార్చడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళా రైతులు కార్యాలయాన్ని చేరుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఈ భవనం ఖాళీగా ఉండటంపై మండల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ వ్యవసాయ కార్యాలయాన్ని మళ్లీ ఉపయోగంలోకి తీసుకురావాలని, లేదా ఇతర ప్రభుత్వ శాఖకు కేటాయించి ప్రజల అవసరాలకు వినియోగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# క్రీడోత్సవాలకు హాజరై క్రీడాకారులకు ప్రోత్సాహం అందించండి

- మండల అధికారులను కోరిన సీజీఆర్ ట్రస్ట్



**గుమ్మడిదల, జనవరి 8 (సిరి న్యూస్) :** (రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడోత్సవాలకు మండలాధికారులు హాజరుకావాలని సి జి ఆర్ ట్రస్ట్ సభ్యులు కోరారు. సిజీఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తో పాటు ట్రస్ట్ సభ్యులు మండల తహసిల్దార్ పరమేశం, మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ దశరథ, ఎస్సై లక్ష్మి కాంత్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మధుకర్, మండల విద్యాధికారి పొలీణ, ట్రాన్స్ కో ఏఈ రవీందర్ కలిసి ఈనెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు మండల కేంద్రమైన గుమ్మడిదలలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడోత్సవాలకు హాజరుకావాలని కోరడం జరిగినట్లు ట్రస్ట్ సభ్యులు చెన్నం శెట్టి సూర్యనారాయణ, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సత్యనారాయణ, ఎలుక కృష్ణ, ఆంజనేయులు, జైపాల్ రెడ్డి తెలిపారు.



# గీతంలో సంక్రాంతి సంబరాలు



- సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించిన విద్యార్థులు

**పటాన్ చెరు, జనవరి,8, (సిరి న్యూస్):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం సంక్రాంతి సంబరాలను ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. మన దేశ గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల సంక్రాంతి సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించాయి. మొత్తం మీద పంటల వేడుక రంగులు, సంప్రదాయాలు పండుగ స్ఫూర్తిని సజీవంగా నిలిపాయి. పలు విభాగాల విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఐక్యత, సామరస్యాన్ని సూచిస్తూ భోగి మంటలను వెలిగించడం తో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గొబ్బెమ్మల తో అలంకరించిన సాంప్రదాయ రంగోలి (ముగ్గు) డిజైన్లు, గాలి పటాలు ఎగురవేయడం, సంప్రదాయ దుస్తులలో విద్యార్థులు చేసిన ఆకర్షణీయమైన జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రాంగణమంతా ఉత్సాహభరిత మైన సాంస్కృతిక ప్రదేశంగా మారింది. ఈ వేడుకలలో ముఖ్యాంశాల లో ఒకటి, వ్యవసాయంలో రైతుకు అండదండలుగా నిలిచే పశువుల పట్ల కృతజ్ఞతను సూచించే తెలుగు రాష్ట్రాల విలక్షణమైన సంక్రాంతి ఆచారమైన సాంప్రదాయ గంగిరెద్దులు, పండుగ శోభను మరింత ఇనుమడింప జేశాయి. నేటి యువతకు పురాతన పంటల సంప్రదాయాలను పరిచయం చేయడానికి గాను ఎడ్ల బండి సవారీలు కూడా నిర్వహించారు. అరటి ఆకులపై వడ్డించే సాంప్రదాయ బంతి భోజనం, దీనికి అదనంగా చెరుకు రసం ఈ వేడుకలలో కీలక ఆకర్షణగా నిలిచాయి. గీతం లోని ఇంజనీరింగ్, మేనేజ్మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్.. ఇలా అన్ని విభాగాల విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని, పండుగ అనుభవాన్ని మరుపురాని జ్ఞాపకంగా పదిలం చేసుకున్నారు.





తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఉల్లాసభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రాంగణ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి, సమగ్ర ప్రాంగణ వాతావరణాన్ని ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను ఈ వేడుకలు పునరుద్ఘాటించాయి. ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ పర్యవేక్షణలో, విద్యార్థి క్లబ్ అన్వేషణ ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహించింది.

# బీరంగూడ స్మశాన వాటికను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్



**అమీన్ పూర్, జనవరి 8, (సిరిన్యూస్):** అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని బీరంగూడలోని స్మశాన వాటిక అభివృద్ధి చేయాలనీ గత కొన్ని రోజులుగా బీజేపీ నాయకుల చేస్తున్న విజ్ఞప్తి మేరకు స్మశానవాటిక వద్దకు విచ్చేసి అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్. ఈసందర్భంగ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ సమస్యలను కమీషనర్ కి వివరించారు, స్మశాన వాటిక మొత్తంగ బురదమయంగ మారిందని, రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని, నీటి వసతి కొరకు బోరు వేసి స్నానాల గదులు నిర్మించాలని, చెత్త చెదారం తొలగించి పూల చెట్లను నిర్మించి సుందరంగా మార్చాలని, ఈ ప్రాంతం జన సంచారం లేక అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారిందని, మరొకవైపు నుండి కబ్జాకోర్లు ఎగబడుతూ అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని సమస్యలను వివరించారు, సమస్యలపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ కమీషనర్ తప్పకుండ త్వరలోనే బీరంగూడ స్మశాన వాటిక అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. అన్ని రకాలుగ అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. స్మశాన వాటిక సమస్యపై స్పందించిన కమిషనర్ కు అదెల్లి రవీందర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో డి ఈ వెంకటరమణ, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, బీజేపీ నాయకులు బంటు, ప్రవీణ్, జిహెచ్ఎంసి జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారులు పల్లెబాట



**సదాశివపేట. జనవరి 8 (సిరి న్యూస్):** గ్రామాలలో విద్యుత్ సమస్యలు తీర్చేందుకే పల్లె బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎలక్ట్రిసిటీ డి ఈ నెహ్రూ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రేజింతల గ్రామంలో విద్యుత్ పల్లె బాట ద్వారా గ్రామంలోని సమస్యలను సర్పంచ్ ఆశి రెడ్డి, గ్రామ విద్యుత్ అధికారులకు సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఏ డి వీరారెడ్డి , ఏ ఇ మధుసూదన్ రెడ్డి , లైన్మెన్ ప్రేమ్ కుమార్ ఇతర సిబ్బంది గ్రామంలో కరెంటు సమస్యలు మరియు కొత్త ట్రాన్స్ఫార్మ్ లు, కొత్త కరెంటు లైన్లు గల సమస్యలను గ్రామంలో సందర్శించి విడతలవారీగా సమస్యను తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు కిష్టారెడ్డి , నవాజ్ రెడ్డి , రామ్ రెడ్డి వార్డు సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# నిరక్షరాస్యత నిర్మూలనే ఉల్లాస్ లక్ష్యం



**పటాన్ చెరు, జనవరి 8, సిరి న్యూస్):** నిరక్షరాస్యత నిర్మూలనే ఉల్లాస్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పిఓ స్వాతి వెల్లడించారు. ఉల్లాస్ కార్యక్రమంపై మహిళా సమాఖ్య సభ్యులకు గురువారం పటాన్ చెరు పట్టణంలోని జిహెచ్ఎంసి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో శిక్షణ తరగతులు జరిగాయి. ఓరుగల్లు మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్లు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా స్వాతి మాట్లాడుతూ.. అక్షరాస్యతను నిర్మూలించడానికై ఇది ఒక గొప్ప అడుగని ఆమె వర్ణించారు. అక్షరాస్యత పెరిగితే వ్యక్తిగత లాభంతో పాటు సమాజం కూడా ముందుకు సాగడం సులభం అవుతుందని తెలిపారు. చదువు మధ్యలో నిలిపివేసిన లక్షలాది మంది వయోజనులు చదువు నేర్చుకోనే అవకాశం కల్పించడమే ఉల్లాస్ ప్రధాన లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఓలు రేఖ, విజయజ్యోతి, వాసు, టిఎల్ఎఫ్ కోశాధికారి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవు

- సిర్గాపూర్ ఎస్సై మహేష్




**నారాయణఖేడ్, జనవరి 8 (సిరి న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేయడానికి ఉపయోగించే చైనా మంజా వల్ల మనుషులకు, పక్షులకు ప్రాణాపాయం కలుగుతోందని, దీనిని ప్రభుత్వం నిషేధించినప్పటికీ కొందరు దుకాణదారులు విక్రయిస్తున్నారని సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ, చైనా మంజాను విక్రయించే వరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

**ఆందోల్ జనవరి 8 (సిరి న్యూస్):** ఆందోల్ మండల్ సంగుపేట గ్రామ నివాసి రవీందర్ వయస్సు 40 సంవత్సరాలు గత కొన్ని సంవత్సరాలుగా ఆరోగ్యశ్రీలో ఉద్యోగం చేస్తున్నాడు. రవీందర్ కు గత కొన్ని రోజుల క్రితం చిన్న యాక్సిడెంట్ అవ్వడంతో మనస్థాపానికి గురై బుధవారం సాయంత్రం 6 గంటలకు ఆందోల్ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు గంటల స్థలానికి చేరుకొని మృతుని యొక్క వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు తెలియజేశారు. గజ ఈతగాళ్ల సహాయంతో, ఎన్డీఆర్ఎఫ్ బృందం తో గాలింపు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం ఒకటి గంటలకు గజఅయితగాడు మెదక్ నుంచి వచ్చి మృతి చెందిన వ్యక్తిని బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం జోగిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి శవాన్ని తరలించారు.




## బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్

# కళాశాలలో రేసింగ్ పోటీలు

- విష్ణు కాంక్రీట్ కానో 2026 ఫైనల్ పోటీలు
- బీవీ రాజు కళాశాలలో 2వ జాతీయ స్థాయి పోటీలు



**నర్సాపూర్ జనవరి 8 (సిరి న్యూస్):** సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ జాతీయ స్థాయిలో 2వి సారి "విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో" VNCCC-2026 ఫైనల్ రేసింగ్ పోటీలు గురువారం B V రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 34 ఇంజనీరింగ్ కాలేజీలు కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్ఘడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కల ప్రముఖ ఐఐటీ, ఎన్ఐటీ, ప్రైవేట్ యూనివర్సిటీ, ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలు కేరళ సెయింట్ గెట్స్ కొట్టాయం, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కర్ణాటక లింగరాజప్ప ఇంజనీరింగ్ కాలేజీ, ఐఐఐటీ బాసర, SRKR భీమవరం, సీబీఐటీ, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ,, సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీ విజయవాడ, JNTU కాలేజ్ ఆఫ్. ఇంజనీరింగ్ ,హైదరాబాద్, ఐఐఐటి బాసర, విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, శ్రీ విష్ణు ఇంజనీరింగ్ కాలేజీ ఫర్ విమెన్, విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ, B V రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె వి విష్ణు రాజు మాట్లాడుతూ ఈ పోటీలు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక అద్భుతమైన అవకాశంగా మారుతుందని హైడ్రో డైనమిక్స్, డిజైన్, కాంక్రీట్ మెటీరియల్స్, మిక్స్ డిజైన్లలో ప్రాక్టికల్ జ్ఞానం పెంపొందించడం. సివిల్ ఇంజనీరింగ్ సాంకేతిక కోణాలను అన్వేషించేందుకు విద్యార్థులను ప్రోత్సహించడం. ఆవిష్కరణ, సమగ్రత, మార్పు ద్వారా ఒక స్థిరమైన భవిష్యత్ నిర్మాణానికి సహకరించడం. విద్యార్థులకు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం పడవల ఇంజనీరింగ్ డిజైన్ లో విద్యార్థుల నైపుణ్యం తెలుసుకున్నారు. ఎండ్యూరెన్స్ రేస్ పడవల పోటీ లను ప్రారంభించారు డాక్టర్ అనిల్ కుమార్ చిలకపాటి, ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ అఫ్ ఆర్కిటెక్చర్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, మాట్లాడుతూ ఈ పోటీలు నిర్వహించడం చాలా కష్టమైనప్పటికీ దేశవ్యాప్తంగా విద్యార్థులు పాల్గొనడం మొట్టమొదటి సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ బీవీఆర్ఐటీ కావడం చాలా సంతోషమని విద్యార్థులు నిజ జీవిత పాఠాలు సాంకేతిక నైపుణ్యం, టెక్నాలజీ అనుసంధానం వృత్తిపట్ల విద్యార్థులకు మంచి క్రమశిక్షణ పోటీ తత్వం అలవడుతుందని ఉన్నత ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఈ పోటీలో మొదటి బహుమతి రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ టెక్నాలజీ, ఐఐఐటీ బాసర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. 50,000 రెండవ బహుమతి బి వి రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (BVRIT) సివిల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. 30,000/-బహుమతులు ప్రధానం చేశారు.. విజేతలైన ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులకు మెరిట్ అధారంగా ఒక లక్ష 75 వేల నగదు బహుమతుల ప్రధానం చేశారు. విజేతలను కాలేజ్ యాజమాన్యం, డైరెక్టర్, ప్రిన్సిపాల్, సివిల్ విభాగ అధిపతి అభినందించారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్, డా.లక్ష్మీ ప్రసాద్ ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్, కన్వీనర్ అఫ్ ది ప్రోగ్రామ్ డాక్టర్ ఎస్ . కృష్ణారావు అన్ని విభాగాల హెచ్ఓడిలు, డీన్స్ సివిల్ ఇంజనీరింగ్ అసోసియేట్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ విజయ్ కుమార్, కో కన్వీనర్, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, సిబ్బంది వివిధ ఇంజనీరింగ్ కాలేజీల విద్యారులు కళాశాల మేనేజర్ బాపిరాజు గారు, సురేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పాల్గొన్నారు.






Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.